9)లలిత

ప॥ ఒల్లడుగాక దేహి వుద్యోగించడుగాక। కొల్లలైనమేలు తనగుణములో నున్నది॥

చ॥ తలచుకొంటేజాలు దైవమేమి దవ్వా। నిలుచుక తనలోనే నిండుకున్నాడు।
చలపట్టితేజాలు సర్గమేమి బాతా। చలివేడి నాలికపై సత్యములోనున్నాడు॥

చ॥ ఆయమెఱిగితే జాలు నాయుష్యము గరవా। కాయపుటూపిరిలోనే గని వున్నది।
చేయబోతే పుణ్యుడుగా జీవునికి దడవా। చేయూర గర్మము తనచేతిలోనే వున్నది॥

చ॥ మొక్కనేరిచితే జాలు మోక్షమేమి లేదో। యెక్కువ శ్రీవేంకటేశు డిదె వున్నాడు।
దక్కగొంటేజాలుపెద్దతనమేమి యరుదా। తక్కక శాంతముతోడిదయ లోన నున్నది॥